క్లుప్తంగా

ఘనంగా అమ్మవారి తిరునాళ్ల

గురజాల : మండల పరిధిలోని దైద, తేలుకుట్ల జంట గ్రామాల్లో వేంచేసియున్న శ్రీ పాత పాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల బుధవారం ప్రారంభమైంది. వేకువ జాము నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. గ్రామ పురవీధుల్లో శిడి మాను ఉత్సవం సాయంత్రం సమయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శిడి మానుకు రైతులు తమ పంట పొలాల్లో పండించిన కూరగాయాలు, పండ్లు కట్టి ప్రత్యేకంగా ఆలంకరించి గ్రామ పురవీధుల్లో ఉత్సవం నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు చేపట్టారు.

కలెక్టర్ ట్రోఫీ రన్నరప్‌గా పిడుగురాళ్ల జట్టు



పిడుగురాళ్ల: నర్సరావుపేటలో ఉద్యోగులకు నిర్వహించి కలెక్టర్ ట్రోఫీ రన్నర్‌గా పిడుగురాళ్ల మున్సిపాలిటీ టీమ్ నిలిచింది. పిడుగురాళ్ల పట్టణంలో అర్జున గ్రౌండ్స్‌లో నిర్వహించిన మ్యాచ్‌లో మంచి ప్రదర్శన కనబరిచి నర్సరావుపేటలో నిర్వహించిన జిల్లా పోటీల్లో రన్నర్‌గా నిలిచినట్లు మున్సిపల్ టీమ్ కెప్టెన్ ఏఈ రాఘవేంద్ర తెలియజేశారు. అనంతరం గెలుపొందిన జట్టును పిడుగురాళ్ల ఉద్యోగులందరు అభినందించారు.

జగనన్న నువ్వే మా భవిషత్తు పోస్టర్లు ఆవిష్కరణ

మాచర్ల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమ పోస్టర్లు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ మూడు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు.

జిల్లా ఉత్తమ పాఠశాల మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్



పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా ప్రథమ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ లోతేటి శంవశంకర్ మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డును అందజేశారు. నర్సరావుపేటలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లోతేటి శివశంకర్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగాల ధనలక్ష్మీ ప్రశంసా పత్రం, మెమొంటోను అందుకున్నారు. ఉత్తమ పాఠశాలగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని, మన బడి నాడు నేడు కార్యక్రమం ద్వారా రూపురేఖలు మారిపోయ్యాయని ఆమె తెలియజేశారు.

పిడుగురాళ్ల పశువైద్యశాలకు ఉత్తమ అవార్డు

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పశువైద్యశాలకు ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఉత్తమ అవార్డును అందించారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిడుగురాళ్ల పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డీఎస్ఎం మోహన్‌రెడ్డి ఉత్తమ అవార్డును అందించారు. పల్నాడు జిల్లా ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఈ అవార్డును పిడుగురాళ్ల పశువైద్యశాలకు ఉత్తమ ప్రతిభా పురష్కారం అందించినందుకు, తమ సేవలను గుర్తించి ప్రోత్సాహం అందించటం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ మోహన్‌రెడ్డి తెలిపారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా రెంటచింతల

రెంటచింతల: వ్యర్థ పదార్థాల నుంచి సంపద సృష్టిలో రెంటచింతల గ్రామ పంచాయతీ జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఎం. విజయ భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పల్నాడు జిల్లా ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా నర్సరావుపేటలో ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, కార్యదర్శి గుండ్రెడ్డి అనంత కోటేశ్వరరావులు ఉత్తమ పంచాయతీ అవార్డు తీసుకున్నారు.

ఘనంగా సిరిమాను ఉత్సవం

పిడుగురాళ్లరూరల్: కొంగుబంగారు తల్లి అద్దంకి నాంచరమ్మ 120వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని కరాలపాడు గ్రామంలో వేంచేసియున్న అద్దంకి నాంచరమ్మ అమ్మవారి 120 వార్షిక వేడుకలను బుధవారం ఘనంగ ఆనిర్వహించారు. దీనిలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిమాను ఊరేగింపు నిర్వహించారు. ఈ మహోత్సవానికి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిమాను ఊరేగింపులో పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ నేటి తరానికి స్ఫూర్తి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : మహనీయుల ఆశయాలు సాధించాలని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామాపురంలో బుధవారం జరిగిన బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్రం కోసం పోరాటం చేశారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక మంత్రి పదవులు చేపట్టి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే కాసు అన్నారు. విభిన్న జాతులు, మతాల వాళ్లందరూ ఈ రోజు ఒకే గొడుగు కింద బతుకుతున్నామంటే మహాత్మగాంధీ, అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ లాంటి మహానుభావుల పుణ్యమేనని, కుటుంబాల కోసం, డబ్బు, పదవుల కోసం మహనీయులు బతకలేదని, అంటరానితనం, మహిళలపై దాడులు, అసాంఘీక కార్యక్రమాలు రూపుమాపేందుకు పోరాటం చేశారని, అనేక చట్టాలు తీసుకురావడం వల్ల అందరూ చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎమ్మెల్యే కాసు పేర్కొన్నారు. మహనీయుల బాటలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా నేరుగా ప్రజల అకౌంట్‌ల్లోకి నగదు బదిలీ చేస్తున్నారని, రామాపురంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాసు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, వైస్ ఎంపీపీ కందుల జాను, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ, ఎంపీటీసీ ఆకూరి వెంకటరెడ్డి, సర్పంచ్‌లు నన్నెబొయిన వెంకయ్య, కూసం నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకూరి వీరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కర్నాటి సైదారెడ్డి, మాశెట్టి పుల్లారావు, నాయకులు పరిమి బాబు, మాశెట్టి బుజ్జి, సైదులు పాల్గొన్నారు.



రామాపురంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్

గురజాల : స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశానికి విశేష సేవలందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక పల్నాడు కన్వెన్షన్ హాల్‌లో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే కాసు ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, నగర పంచాయతి చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ,ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, వి అమరారెడ్డి, గురజాల మార్కెట్ యార్డు చైర్మన్ కె అంద్రెయ్య, షేక్ పీర్ అహ్మద్,కె రవిశంకర్, కావూరి అంజిబాబు, కె గిరిబాబు, దాచేపల్లి మండల నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు

తహసీల్దార్ కార్యాలయంలో...

గురజాల తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. తహశీల్దార్ మీసాల దానియేలు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

భారతజాతి ఆణిముత్యం జగ్జీవన్‌రామ్

రెంటచింతల: భారతజాతి ఆణిముత్యం మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబు జగ్జీవన్‌రామ్ జీవితాన్ని నేటి రాజకీయనాయకులు ఆదర్శంగా తీసుకుని ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించాలని కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతిని పురష్కరించుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గాదె బూర్గుమల్రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు పూజల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నతమైన వ్యక్తి బాబు జగ్జీవన్‌రావు

పిడుగురాళ్ల : భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్‌రావు అణగారిన ప్రజల కోసం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ చింతా వెంకట రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు గర్నె నాగేశ్వరరావు, కె. సుందరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జూలకంటి శ్రీనివాసరావు, రాంగోపాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

గురజాల : భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ 116 వ జయంతిని ఎస్సీ న్యాయవాదుల ఆధ్వర్యంలో బుధవారం కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది కత్తి చలమరాజు మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం అణగారిన కులాల హక్కుల కోసం వారి అభ్యున్నతికి పోరాటం చేసిన నాయకుడు అన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో...

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ నాయకుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పిల్లి ప్రేమానందం, కౌన్సిలర్లు పసుపులేటి ఆనంద్‌బాబు, కుక్కమూడి సుందరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొఠారు నరసింహారావు, ముద్దా మరియదాసు, కందుకూరి మరియానందం, అందుగుల చరణ్, బంక బుజ్జి, పసుపులేటి అనిల్‌కుమార్, నర్రా మరిబాబు, బంక ఏసుబు, బంక జాకోబు, కుక్కమూడి సన్నీ, దోమల స్వామి, చల్లగుండ్ల రమేస్, అశోక్, కొమ్ము అశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. లెనిన్‌నగర్‌లో పట్టణంలోని కార్ప్ సంస్థ ఆధ్వర్యంలో 115 బాబు జగజ్జీవన్‌రావు జయంతి వేడుకలను నిర్వహించారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

విజయపురిసౌత్: భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్కు ఆధ్వర్యంలో బుధవారం విజయపురి సౌత్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఊరే మార్కు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. విజయపురిసౌత్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు వంకాయలపాటి రామదాసు, ఎం డేనియల్ రాజు, ప్రసాద్, మంద సామేల్, బీరేడ్డి నాగేశ్వరావు, మేస్త్రీ దానియేలు, కోటేశ్వరావు, రంగా తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రొట్టెల పంపిణీ

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదరణ సహాయ సమితి కార్యదర్శి జోసఫ్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు డి ఓబైసీ, కెపి చారి, ఘంటా సత్యనారాయణరెడ్డి, అప్పలస్వామి, నాగార్జున, ఆసుపత్రి సిబ్బంది లలిత, సుధారాణి, సుధాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు జగ్జీవన్‌రామ్



బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సీఐ జయకుమార్, మండల ప్రజా ప్రతినిధులు

కారెంపూడి: స్వాతంత్ర సమరయోధులు, భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శవంతమైన మహనీయుడని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కారెంపూడి సీఐ దార్ల జయకుమార్ కోరారు. స్థానిక జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బాబూ జగ్జీవన్‌రామ జయంతి వేడుకను బుధవారం నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎంపీపీ శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ మాట్లాడుతూ ఆ రోజుల్లోనే అంటరానితనం రూపుమాపడానికి పోరాటం చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, సర్పంచ్ రమావతు ప్రమీలాభాయి తేజా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, ఎంపీటీసీ షేక్ అరీఫ్, చల్లా ప్రసాద్, పాతూరి రామిరెడ్డి, ఆశం భాస్కరరెడ్డి, మర్రి శేషయ్య, చింతల శ్రీను, బొమ్మిన హనుమయ్య, కోరె సత్యం, కాల్వ ప్రభుదాసు, కాలె రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎంపీటీసీ అంతరగడ్డ యేసోబు కాలనీ పెద్దలు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల : ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక పల్నాడు కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఎమ్మెల్యే కాసు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుంచి 16 రోజుల పాటు ప్రతి గ్రామ సచివాలయ కన్వీనర్, వలంటీర్, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు - మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. అందరూ సమన్వయంగా వుండి ప్రజలకు వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పథకాలు ఏ విదంగా అందుతున్నాయి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వం-నేటి ప్రభుత్వంకు తేడాను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలన్నారు. మాట తప్పిన చంద్రబాబు-మాటకు కట్టుబడి పాలన అందిస్తున్న జగన్‌కు తేడా గుర్తించే విదంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఇంకా సమస్యలు వుంటే తెలుసుకుని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ప్రతి ఇంటికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి స్టికర్ అందించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), నగర పంచాయతీ చైర్పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ షేక్ బడేజానీ, ఎంపీపీ కె నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వి శేషమ్మ చలమయ్య,గురజాల మార్కెట్ యార్డు చైర్మన్ కె అంద్రెయ్య, పీర్ అహ్మద్, వీరంరెడ్డి అమరారెడ్డి, కె గిరిబాబు, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి

మాచవరం: మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిరంతరం ఎంతో కృషి చేస్తోందని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీరుక్మిణీపురం గ్రామ సచివాలయ పరిధిలోని సింగరాయపాలెంతండాలో జగనన్నే మా భవిష్యత్ - మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ముందుగా పిల్లుట్ల నుంచి సింగరాయపాలెం తండా గ్రామానికి సుమారు 2 కిలో మీటర్లు మార్కెట్ యార్డు నిధులు రూ.1కోటి 15 లక్షలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల సమన్వంతో గురజాల నియోజకవర్గంలో మొదటిగా సింగరాయపాలెం తండాలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఎంతో కాలంగా ఎస్టీలు ఎదురుచూస్తున్న స్వయం పాలన అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎస్టీల స్వయం పాలన సీఎం జగన్ మోహన్‌రెడ్డితో నెరవేరిందన్నారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుంటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జడ్పీటీసీ జె.శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాదు పాల్గొన్నారు.

గృహ సారథులే వైఎస్సార్ సీపీ రథసారథులు

రెంటచింతల: గృహ సారథులే వైఎస్సార్ సీపీ రథసారథులని మండల సచివాలయాల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రెంటచింతల, మిట్టగుడిపాడు, గోలి, పశర్లపాడు, పాలువాయి గ్రామాల్లో గృహ సారధులకు, సచివాలయ కన్వీనర్లకు, గ్రామ వలంటీర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు మోర్తల ఉమ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పూజల రామయ్య, వైస్ సర్పంచ్ ఏరువ ప్రమీల విజయభాస్కర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, పార్టీ నేతలు వెన్నా వెంకటేశ్వరరెడ్డి, ఏరువ ప్రతాప్‌రెడ్డి, వెన్నా లింగారెడ్డి, చల్లా మట్టారెడ్డి, ఏలూరి సత్యం, బి.తిరుపతిరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్ సీపీ లక్ష్యం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల రూరల్: మహిళాభివృద్ధి ద్వారానే మన దేశం అభివృద్ధి జరుగుతుందని, అమ్మ కడుపులోని బిడ్డ నుంచి ఆశీర్వదించే అవ్వ వరకు ప్రతి ఒక్కరి అవసరాలు గుర్తించి సంక్షేమ పథకాలు అందజేస్తోందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయలో మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళల కోసం అమ్మ ఒడి, వసతి దీవెన, సున్నా వడ్డీ, ఈబీసి నేస్తం, కాపు నేస్తం, కళ్యాణ మస్తు, ఇళ్లపట్టాలు, అక్క చెల్లెమ్మల పేరుతో సంక్షేమ పథకాలు అందించటమే కాకుండా స్థానిక సంస్థల్లో 50 శాతం సీట్లు కేటాయించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. మహిళల రక్షణకోసం దిశ చట్టాన్ని, దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసి అక్క చెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చేందుకు జగనన్న పనిచేస్తున్నాడని, ఈ ప్రభుత్వానికి మీరు, మీ కుటుంబ సభ్యులు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం 945 స్వయం సంఘాల గ్రూపులకు రూ.7.99కోట్ల చెక్కులను ప్రభుత్వ విప్ పిఆర్కే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద మంగమ్మ, వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, జెడ్పీటీసీ మండ్లి పెదమల్లు స్వామి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, సర్పంచ్‌లు ఓరుగంటి చిన్నా, ముక్కా గురవయ్య, జూకూరి వెంకట్రామయ్య, నాయకులు బూడిద శ్రీనివాసరావు, ఆరికట్ల చంద్రారెడ్డి, డ్వాక్రా సమైఖ్య సంఘం అనూష తదితరులున్నారు.



మహిళలనుద్దేశించి మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

నేడు మిరియాలలో ఆవుదేవర తిరునాళ్ల



ఆవుదేవర ఆలయం

కారెంపూడి: ఆవుకు గుడి కట్టి పూజించే అరుదైన సంప్రదాయం ఉన్న మండలంలోని మిరియాల గ్రామంలో గురువారం ఆవుదేవర తిరునాళ్ల జరగనుంది. ప్రతి రెండేళ్లకోసారి గ్రామస్తులు ఆవుదేవర తిరునాళ్ల నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దూడకు పాలిస్తున్న ఆవు విగ్రహం మూలవిరాట్‌గా ఇక్కడ పూజలందుకుంటుంది. గ్రామంలో ఆవుదేవరకు రెండు ఆలయాలున్నాయి. గ్రామంలో ఉన్న ఆలయంలో ఉత్సవ విగ్రహం, గ్రామానికి దక్షిణ దిక్కున ప్రధాన ఆలయంలో కూడా అదే రూపం ఉన్న రాతి ఉత్సవదేవర కొలువై ఉంది. తిరునాళ్ల నాడు రాత్రి విద్యుత్ ప్రభలు కట్టడంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవంలో వేలాదిగా ప్రజలు పాల్గొని ఆవుదేవరకు పూజలు చేస్తారు. గ్రామస్తులంతా దీనిని ప్రధాన పండుగగా జరుపుకుంటారు. బుధవారం నాడు రాత్రి గ్రామంలో వీరబోణం ఉత్సవం నిర్వహించనున్నారు. వీరబోణంతో ఊరేగింపుగా అర్ధరాత్రికి ఆవుదేవర గుడికి చేరుకుని దేవరకు అర్పిస్తారు. తెల్లవారు జామున గుడి ముందు వేసిన ముగ్గును ఆవుచే తొక్కించే కార్యక్రమం నిర్వహిస్తారు. ఆ తర్వాత గ్రామంలోని గోవులను లేగదూడలను ఎద్దులను గుడి చుట్టూ తిప్పి ఆవుదేవర ఆశీస్సులను రైతులు పొందుతారు. అంతకు తెల్లవారుజామున పాలుపొంగించి పొంగుతున్న పాలను వియ్యపు వరుసైన వారు దోసిళ్లతో పట్టే ఆచారం కొనసాగుతుంది. ఇలాంటి క్రతువులను వంశపారంపర్యంగా ఉత్సవాల నిర్వహణలో పాల్గొంటున్నవారు నిర్వహిస్తారు.

ఉత్తమ పంచాయతీ అధికారిగా వెంకట్రామయ్య



మాచర్ల రూరల్: గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ వ్యర్థాల నుంచి వర్మీకంపోస్టు ఎరువులను తయారు చేసి ఆదర్శంగా నిలిచిన తాళ్ళపల్లి గ్రామం ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుల చేతుల మీదుగా అవార్డును కార్యదర్శి ఆవుల వెంకట్రామయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు ఎంపికలో ప్రభుత్వ విప్ పిఆర్కే, గ్రామ సర్పంచ్, ప్రజలు, నాయకులతో పాటు, ఎంపీడీఓల కృషి ఎంతో ఉందన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం



కారెంపూడి: అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంకాలమ్మ గుడి సెంటర్‌లో అయ్యప్పస్వామికి కారెంపూడి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా చేయించిన అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని వేదికపై ఉంచి పడిపూజ నిర్వహించి వివిధ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామిని కనుల పండవగా పూలతో అలంకరించారు. సంప్రదాయబద్ధంగా గురుస్వాములు పూజలు నిర్వహించారు. సూరేశ్వరాలయంలో ఉన్న అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని సంప్రదాయ కేరళ వాయిద్యాకారులతో వెలుపలికి తీసుకొచ్చి గ్రామోత్సవం నిర్వహించారు. ప్రజలు అయ్యప్పను దర్శించుకున్నారు. గ్రామోత్సవం అనంతరం స్వామివారికి బహిరంగ ఉత్సవ వేదికపై ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.

ఉత్తమ ఆదర్శ పాఠశాలగా సాగర్ క్యాంప్-1



విజయపురిసౌత్: పల్నాడు జిల్లా ప్రథమ వార్షిక మహోత్సవం సందర్భంగా నరసరావుపేటలో జరిగిన వేడుకల్లో మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని క్యాంప్-1 ప్రాథమిక పాఠశాలకు పల్నాడు జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు దక్కింది. జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ప్రభుత్వవిప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మంగళవారం హెచ్ఎం మల్లిఖారునరావుకు షీల్డ్, ప్రసంశాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి గుర్తింపు సాధించడానికి కారణమైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జునరావును ఉద్దేశించి జిల్లాలో ఉత్తమ ఆదర్శ పాఠశాలగా ఉండటం మా అందరికి ఎంతో ఆనంతదాయకమని ముస్ముందు రోజుల్లో ఇటువంటి ఉత్తమ ఆదర్శ పాఠశాలలుగా ఇంకా ఎన్నో తీర్చిదిద్దాలని కొనియాడారు. ఆ పాఠశాలలో పనిచేసిన, పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన దాచేపల్లి

దాచేపల్లి :అయ్యప్ప నామస్మరణతో దాచేపల్లి మారుమ్రోగింది. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నారాయణపురం బ్రహ్మానాయుడు ఆడిటోరియంలో అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా 10వ వార్షిక మహాపడిపూజ కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవ విగ్రహంను ఏర్పాటు చేశారు. పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. అయ్యప్పస్వామిని దర్శించుకుని ఎమ్మెల్యే కాసు.. ఆడిటోరియంలో జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.